ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధు

## గరీబోడి బలమైన ఆయుధం ఓటు

**కాంగ్రెసోళ్లను నమ్మి గోసపడుతున్నం ■ పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

కాటారం, మే 7 : గరీబోడి బలమైన ఆయుధం ఓటు అని, దాని విలువ ఎంత గొప్పదో ఆలోచన చేయాలని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఆగర్భ శ్రీమంతుడు, సామాన్యుడికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని దేవరాంపల్లి, దామెర కుంట గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఓటుతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన శ్రీధర్‌బాబు ఇప్పటి వరకు ట్రైలరేనని, ఇక నుంచి 70 ఎంఎం సినిమా చూపిస్తామని అనడంలో ఆంతర్యం ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. అలాంటి ఎమ్మెల్యే ఇవాళ ఉపాధి హామీ పని ప్రదేశానికి వచ్చి గరీబోళ్ల మధ్య కింద కూర్చున్నాడని, ఓటుకున్న విలువ అలాంటిదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసోళ్ల మాయమాటలు విని నాలుగు నెలలుగా గోస పడుతున్నామని, మళ్లీ నమ్మితే ఐదేండ్లు ఆగమైపోతామన్నారు. తాను ఎమ్మెల్యేగా నాలుగున్నర ఏండ్లు ఈ ప్రాంత ప్రజలకు సేవలందించానన్నారు. పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పుట్ట మధు కోరారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు జక్కుల రాకేశ్, ఎంపీటీసీ బాసాని రవి, యూత్ మండలాధ్యక్షుడు రామిళ్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, నాయకులు నరివెద్ది శ్రీనివాస్, శ్రీపతి బాపు, మనోహర్, రాజబాపు, రాజేంద్రాచారి, చిట్యాల సమ్మయ్య, విఠల్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మహదేవపూర్‌లో..**

మహదేవపూర్ : మండల కేంద్రంలోని పలు కాలనీల్లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, నాయకులు లింగాల రామయ్య, తోట సుధాకర్, ఇబ్రహీం, చందు, సతీశ్, సమ్మయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

**తాడిచర్లలో..**

మల్హర్ : మండలంలోని తాడిచర్లలో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని, మరోసారి మోసపోవద్దన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీమెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, చెప్యాల రామారావు, గోనె శ్రీనివాస్‌రావు, తాజ్, యాదగిరి రావు, రాజేశ్వరరావు, రాజయ్య, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో ఒకరి మృతి

దబ్బెట సంపత్ (ఫైల్)

కృష్ణకాలనీ, మే 7 : భూపాలపల్లి పట్టణానికి చెందిన ఒక వ్యక్తి వడదెబ్బకు గురై మంగళవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం మేరకు కృష్ణకాలనీలో ఇస్త్రీ షాపు నడిపే దబ్బెట సంపత్ (50) సోమవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో షాపు నుంచి ఇంటికి చేరుకున్న తర్వాత అస్వస్థతకు గురయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు చల్లని నీళ్లు తాగించి పడుకోబెట్టారు. మంగళవారం తెల్లవారు జామున చూసే సరికి మంచంలోనే సంపత్ మృతిచెంది ఉన్నాడు. తీవ్రమైన ఎండలకు తోడు ఇస్త్రీ పెట్టె వేడి కారణంగా వడదెబ్బ తగిలి సంపత్ మృతి చెంది ఉంటాడని స్థానిక వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

# కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు

■ ఎంపీగా సుధీర్‌కుమార్‌ను గెలిపించాలి
■ భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర

చిట్యాల, మే 7 : కాంగ్రెస్ మాయ మాటలను నమ్మొద్దని, రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత దాటవేస్తూ రైతులను గోస పెడుతున్నదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని బావుసింగ్‌పల్లి, జడల్‌పేట, నైన్‌పాక, వరికోల్‌పల్లి, చైన్‌పాక, అందుకుతండా, వెంచరామి గ్రామాల్లో కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. జడల్‌పేటలో ఉపాధి హామీ కూలీలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయాంలో మండు వేసవిలో చెరువులు మత్తళ్లు దుంకాయని, కాంగ్రెస్ పాలనలో చుక్క నీరు లేక వెలవెలపోతున్నాయన్నారు. వేల రూపాయల పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తానని ప్రకటించిన రేవంత్‌రెడ్డి ఏ సంవత్సరమో స్పష్టంగా ప్రకటించాలన్నారు. గత ఏడాది వాన కాలంలో సాగు చేసిన వరి ధాన్యం క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత వచ్చే ఏడాది అంటున్నారని, రైతులు గమనించాలన్నారు. మతతత్వ రాజకీయలతో పబ్బం గడుపుతున్న బీజేపీ తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించారు. సమావేశాల్లో జడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, మాజీ సర్పంచ్ దామరబోయిన నారాయణరావు, దామెర రాజు, అజ్మీరా రాజు, కిరణ్‌నాయక్, నరేశ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

# బీఆర్‌ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం

**కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థన**

ఏటూరునాగారం/గోవిందరావుపేట/ తాడ్వాయి /వెంకటాపూర్/ మల్హర్, మే 7 : బీఆర్‌ఎస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పనుల ప్రాంతాలకు వెళ్లి కారు గుర్తుకు ఓటెయ్యాలని కూలీలను కోరారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో అందిన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని వివరించారు. కాంగ్రెస్ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, ఓట్ల కోసం వచ్చే ఆ పార్టీ నాయకులను ఆరు గ్యారెంటీలపై నిలదీయాలని సూచించారు. ఏటూరునాగారంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారంలో పీఏసీఎస్ చైర్మన్ కొనూరి అశోక్‌గౌడ్, మాజీ సర్పంచ్ రామ్మూర్తి, దన్నపునేని కిరణ్, ఎంపీటీసీ కుమ్మరి స్వప్న, చంద్రబాబు, గండెపల్లి నర్సయ్య, వావిలాల రాంబాబు, భోజారావు, కాళ్ల రామకృష్ణ, గుండెల శ్రీను, బోడ సారయ్య, జాడి హరిబాబు, రామకంటి రాజ్‌కుమార్, కన్నెబోయిన రాజు, భిక్షపతి పాల్గొన్నారు. గోవిందరావుపేట మండలంలోని ముత్తాపురంలో నిర్వహించిన ప్రచారంలో ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, మండల సమన్వయ కమిటీ సభ్యుడు బూర సురేందర్‌గౌడ్, ఎంపీటీసీ వెలిశాల స్వరూప, లావుడ్యా రామచంద్రనాయక్, గ్రామ అధ్యక్షుడు పాయం సమ్మయ్య, వంక లక్ష్మణ్, పస్రా గ్రామ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాసాచారి, కొండ రమేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు. తాడ్వాయి మండలం కాటాపూర్‌లో బీఆర్‌ఎస్ మాజీ మండలాధ్యక్షుడు దిడ్డి మోహన్‌రావు, మాజీ ఎంపీటీసీ ముండ్రాతి రాజమౌళి, కోఆప్షన్ మెంబర్ దిలావర్ ఖాన్, మాజీ సర్పంచ్ గౌరమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్ లాలయ్య, సయ్యద్ హుస్సేన్, భిక్షపతి, లక్ష్మయ్య, రవి, నర్సింగరావు, అనిల్, రెహమాన్, మహేశ్వరాచారి, సత్యం, లక్ష్మణ్ పాల్గొన్నారు. వెంకటాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో జడ్పీటీసీ గై రుద్రమదేవీ అశోక్, నాయకులు మల్క రమేశ్, శ్రీధర్, జ్ఞానేందర్ పాల్గొన్నారు. మల్హర్ మండలం తాడిచర్లలో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాఘవరెడ్డి, చెప్యాల రామారావు, గోనె శ్రీనివాస్‌రావు, తాజ్, యాదగిరిరావు, రాజేశ్వరరావు, రాజయ్య, లింగమూర్తి పాల్గొన్నారు.

గోవిందరావుపేట : ముత్తాపురంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ, బీఆర్‌ఎస్ నాయకులు

## మాట తప్పిన కాంగ్రెస్‌ను ఓడించాలి

**కారుగుర్తుకే ఓటెయ్యాలి ■ బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు**

మంగపేట, మే 7 : రైతులకు రుణమాఫీ చేస్తానని మాట తప్పిన కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌రావు కోరారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను ప్రజలు దీవించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వింటాల్ వడ్లకు రూ.500 బోనస్ ఇస్తానని చెప్పడంతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఫించన్ రూ.4వేలు ఇస్తామని చెప్పి ఇంత వరకు ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రజలు మళ్లీ మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో మల్లూరు దేవస్థాన చైర్మన్ ఎన్ ముకుందం, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్, జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, తాటి కృష్ణ, సీనియర్ నాయకులు, ఆళ్ల జనార్దన్, కోరం నర్సింహులు, చిన్నదర్ చక్రధర్, యర్రంకాని పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి : డీఎంహెచ్‌వో

వాజేడు, మే 7 : వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలందించాలని డీఎంహెచ్‌వో అప్పయ్య సూచించారు. మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శించిన ఆయన ఆశా డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆశ కార్యకర్తలు తమ ప్రాంతానికి సంబంధించిన వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలన్నారు. అనంతరం మందుల నిల్వలతో పాటు ఎక్స్‌రే గదిని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట వైద్యాధికారి రాహుల్ పుంజానియా, వైద్య సిబ్బంది ఉన్నారు.

## 108 సేవలపై అవగాహన

టేకుమట్ల, మే 7 : మండలంలోని వెలిశాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో 108 సేవలు, వాహనంలోని పరికరాల వినియోగంపై జిల్లా మేనేజర్ మేరుగు నరేశ ఆశ వర్కర్లకు అవగాహన కల్పించారు. వాహనంలోని ఆధునిక పరికరాల వినియోగం, పార్థివ దేహన్ని తీసుకెళ్లడం, వేసవిలో గుండెపోటు వచ్చిన కేసులను ఎలా స్వీకరించాలి తదితర అంశాలపై వివరించారు. మెడికల్ ఆఫీసర్ ఆశాజ్యోతి, మెడికల్ టెక్నీషియన్ దేవేందర్, పైలట్ రియాజ్, సత్యం పాల్గొన్నారు.

## అమలుకు నోచుకోని మోదీ హామీలు

**■ జీఎస్టీ పేరుతో దోపిడీ ■ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు**

మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

ఏటూరునాగారం/వాజేడు, మే 7 : ప్రధాన మంత్రి మోదీ ఇచ్చిన హామీలు పదేళ్లలో ఒక్కటి కూడా అమలు కాలేదని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బీజేపీ ఎన్ని ఇచ్చిందో యువతకు చెప్పాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం ఏటూరునాగారం, వాజేడు మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జన్‌ధన్ ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని మోసం చేశారని, జీఎస్టీతో పేదల నుంచి రూ. 54 లక్షల కోట్లు వసూలు చేశారని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న మోడికుంటవాగు ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కాంగ్రెస్ పనిచేస్తుందని, ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్‌ను గెలిపించాలన్నారు. సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కన్నాయిగూడెం జడ్పీటీసీ నామ చందు, స్థానిక నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, వావిలాల ఎల్లయ్య, అయూబ్, దేవేందర్, ముక్కెర లాలయ్య, వాజేడు మండలాధ్యక్షుడు డెనార్జున్‌రావు, డీవీ ప్రసాదరాజు, పునెం రాంబాబు పాల్గొన్నారు.

**'బిల్ట్ ఫ్యాక్టరీని తెరిపించే బాధ్యత నాదే'**

మంగపేట : ప్రజా పాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, బిల్ట్ ఫ్యాక్టరీని తెరిపించే బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి సీతక్క అన్నారు. మండలంలో మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ, రోడ్డు షోలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కులాలు, మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని బీజేపీ చూస్తుందని ఆరోపించారు. పార్లమెంటు అభ్యర్థి బలరాం నాయక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్పొరేట్లకు దోచిపెడుతున్న నరేంద్రమోదీ

■ మత విద్వేషాలు చెలరేగేలా ప్రచారం
■ ఇండియా కూటమి నాయకులు

గణపురం, మే 7 : దేశ సంపదను కొంతమంది కార్పొరేట్లకు ప్రధాని మోదీ దోచిపెడుతున్నారని, ఆ పార్టీ నాయకులకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని ఇండియా కూటమి నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, సీపీఎం భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సీపీఐ కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రేపాక రాజేందర్ స్థానిక నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ భవిష్యత్‌ను నిర్ణయించే కీలకమైన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామన్న బీజేపీ పదేళ్లలో కోటి ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదన్నారు. 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామంటూ బీజేపీ మతవిద్వేషాలు చెలరేగేలా ప్రచారం చేస్తున్నదన్నారు. దేశాన్ని తిరోగమన దిశకు నడిపిస్తున్నదని ఆరోపించారు. ఇండియా కూటమి అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని వారు కోరారు. సమావేశంలో వైస్ ఎంపీపీ విడదినేని అశోక్, కోఆప్షన్ సభ్యులు చోటేమియా, సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, వడ్లకొండ నారాయణ గౌడ్, ముత్యాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

**Form C-1**

**(For Candidate publish in Newspapers, TV.)**

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil ) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **MALOTH KAVITHA, W/o Bhadrunayak, Aged 44 Years, Resident of H.No.6-1-94/6/D, Kondapally Gopal Rao Nagar, Kankar Boad, Mahabubabad Town, Mahabubabad District, Telangana- 506101.**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election : **General Elections to House of People - 2024.**

Name of Constituency :**16-MAHABUBABAD (ST) PARLIAMENTARY CONSTITUENCY, TELANGANA**

I, **MALOTH KAVITHA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| SI No. | (A) Pending cases | | | |
|---|---|---|---|---|
| | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section (s) of Acts concerned and brief description of offence(s) |
| 1) | CC NO.23/2016 SPL. JFCM(PCR) COURT AT WARANGAL | FIR NO.121 OF 2014, Police station: BODRAI GOLLAGUDEM, GUDUR, MAHABUBABAD DIST. | Case is under investi-gation. | U/S.171(e)(f) 188 R/w. 34 IPC Sec. 127(a) RP Act. It is alleged that the candidate distributed money to voters and violated Model Code of conduct. |
| 2) | Not Applicable | FIR NO.53 OF 2024 Police Station:DUM-MUGUDEM, BHADRADI KOTHAGUDEM DISTRICT | Case is under investi-gation. | U/S.188,171(C) Of IPC. It is alleged that the candidate attended a meeting without prior permission and vio-lated Model Code of conduct. |

(B) Details about cases of conviction for criminal offences

| SI No. | Name of Court & date(s) of order(s) | Description of offences(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 2 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |

Sd/-
**MALOTH KAVITHA**

## ముమ్మరంగా ఎక్సైజ్ తనిఖీలు

**95 మందిపై కేసులు : ఎక్సైజ్ సీఐ రామకృష్ణ**

ఏటూరునాగారం, మే 7 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టి గుడుంబా నియంత్రణ, అక్రమ మద్యం రవాణా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్ సీఐ రామకృష్ణ తెలిపారు. మంగళవారం విలేకర్లకు వివరాలను వెల్లడించారు. మార్చి 16 నుంచి ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలాల పరిధిలో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో 182 కేసుల్లో 95 మందిని అదుపులోకి తీసుకుని 1,900 లీటర్ల గుడుంబా, 220 లీటర్ల మద్యం, 320 బీర్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. మద్యం రవాణా చేస్తున్న 13 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. వాటి విలువ రూ. 90 లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 13 వరకు తనిఖీలు ముమ్మరంగా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అక్రమ మద్యం, గుడుంబా అమ్మకాలపై సమాచారం ఇచ్చి ప్రజలు సహకరించాలని కోరారు.

### పోలింగ్ కేంద్రాల పరిశీలన

గణపురం, మే 7 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీ సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎంసీసీ నోడల్ అధికారి, డీఆర్డీవో నరేశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఓటర్లకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఆయన వెంట ఎస్బీఎం జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశ్, ఎన్‌ఆర్‌ఎం కోఆర్డినేటర్ నితిన్, ఇన్‌చార్జి ఏపీవో రాజు, టెక్నికల్ అసిస్టెంట్ శ్రవణ్ తదితరులు ఉన్నారు.

### మూడో రోజు పోలైన 528 ఓట్లు

భూపాలపల్లి రూరల్, మే 7 : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలో మూడో రోజైన మంగళవారం 528 మంది ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి భవేశ్‌మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 1,462 బ్యాలెట్ ఓట్లు నమోదైనట్లు పేర్కొన్నారు. చివరి రోజు అధిక సంఖ్యలో ఓటర్లు వచ్చే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని ఎన్నికల సిబ్బందికి భవేశ్ మిశ్రా సూచించారు.

## వసతులు కల్పించాలి

**భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి భవేశ్‌మిశ్రా**

కృష్ణకాలనీ, మే 7 : ఎన్నికల సామగ్రి కేంద్రంలో అవసరమైన వసతులు కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు రావొద్దని భూపాలపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా సూచించారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ క్రీడా మైదానాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నిక సిబ్బందికి ఈ నెల 12న సామగ్రి అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 317 పోలింగ్ కేంద్రాలు ఊర్పాటు చేశామని, వాటిని 30 సెక్టార్లుగా విభజించామన్నారు. 30 కౌంటర్ల ద్వారా పీవోలు, ఏపీవోలు, ఓపీవోలకు సామగ్రి పంపిణీ చేయనున్నామన్నారు. పోలింగ్ సిబ్బంది కోసం తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, భోజన వసతి కల్పించాలన్నారు. రిజర్వ్ సామగ్రి, ఈవీఎంలు సెక్టార్ అధికారుల వద్ద ఉంటాయని, పోలింగ్‌లో సమస్యలు ఎదురైతే వీటిని వినియోగిస్తాని తెలిపారు. సామగ్రి పంపిణీ రోజు మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్‌ఐ ప్రదీప్ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో హాస్టల్ వర్కర్ మృతి

ఏటూరునాగారం, మే 7 : మండలంలోని ఎలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన చెరుకుల రవికుమార్(38) రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు. సోమవారం రాత్రి ఏటూరునాగారం నుంచి రవి కుమార్ ఇంటికి వెళ్తున్న క్రమంలో రాత్రి 11 గంటలకు గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయాలై మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుడు చిన్నబోయినపల్లిలో హాస్టల్ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. రవికుమార్ భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### బీఆర్‌ఎస్ కమిటీ ఎన్నిక

వెంకటాపూర్, మే 7 : బీఆర్‌ఎస్ నారాయణగిరిపల్లి గ్రామ కమిటీని సీనియర్ నాయకులు అల్లిమియా, ఆశాడపు దేవేందర్, రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోరె రాజబాబు, ఉపాధ్యక్షుడిగా బ్రహ్మచారి, గౌరవ అధ్యక్షుడిగా విజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నజీరుల్లా, కార్యదర్శిగా చింతం సాంబయ్య, కోశాధికారిగా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా దేవేందర్, రాజు, రఘుపతి, సాంబయ్య, తిరుపతి, రాజయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### గడ్డి మందు పట్టివేత

కాళేశ్వరం, మే 7 : అక్రమంగా తరలిస్తున్న 70 లీటర్ల గ్లైసిల్ గడ్డి మందును కాళేశ్వరం అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద మహదేవపూర్ సీఐ రాజేశ్వర్‌రావు, ఎస్సై భవానీసేన్ పట్టుకున్నారు. మంగళవారం సిరొంచలోని పోచంపల్లికి చెందిన చల్లా మహేశ్ తరలిస్తుండగా గడ్డి మందును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

I, **ORUGANTI MEENA, W/o. UPENDER** (New Name), previously called **TANGELLIPELLY MEENA, D/o. YAKAIAH** (Old Name), and resident of village Venktrampuram, Bayyaram Mandal, Dist.: Mahabubabad, T.S., India. and solemnly declare.

**CHANGE OF NAME**

★I, **BHAIKAR LOKESHWAR RAO, S/o. RAMA RAO** (New Name), previously called **BAIKAR LOKESHWAR RAO, S/o. RAMA RAO** (Old Name), R/o. H.No. 13-2-120, Near: SSK Samaj, jyothi Colony, Mattewada, Warangal Dist.-506002, T.S., solemnly declare.
NTW-17038

★I, **BHAIKAR ESHWARI BAI** (New Name) previously called **BAIKAR ESHWARI BAI, W/o. BHAIKAR LOKESHWAR RAO** (Old Name), R/o. H.No. 13-2-120, Near: SSK Samaj, jyothi Colony, Mattewada, Warangal Dist.-506002, T.S., solemnly declare.
NTW-17039

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

# అన్నదాతను ముంచిన వర్షం

■ ఉరుములు, మెరుపులతో వాన
■ పలుచోట్ల తడిసిన ధాన్యం

నమస్తే నెట్‌వర్క్ : ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో మంగళవారం కురిసిన అకాల వర్షానికి రైతులు ఆగమయ్యారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో ధాన్యం రాసులు తడిసిపోయాయి. హఠాత్తుగా వర్షం కురువడంతో టార్పాలిన్లు కప్పి ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులు హైరానా పడ్డారు. మరి కొన్ని చోట్ల కోత దశలో ఉన్న వరి పంట తడవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. గాలి దుమారానికి ధాన్యంపై కప్పిన టార్పాలిన్లు ఎగిరిపోయాయి. వర్షం నుంచి ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరి పంటలు నేలమట్టమై ధాన్యం గింజలు, మామిడి కాయలు నేలరాలాయి. రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దావూద్ కోరారు. గాలి దుమారానికి అక్కడక్కడ చెట్లు విరిగి రోడ్లపై పడ్డాయి. ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

**భూపాలపల్లి జిల్లాలో వర్షపాతం..**

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి జిల్లాలో మంగళవారం ఉదయం 8.30 గంటల వరకు ఒక మోస్తరు వర్షపాతం కురిసిందని వాతావరణ శాఖ అధికారులు ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా పరిధిలోని మహాముత్తారం మండలంలో 53.8 మిల్లీ మీటర్లు, మొగుళ్లపల్లిలో 19.3 మి. మీ, చిట్యాలలో 12.3 మి.మీ, రేగొండ 14.8 మి.మీ, టేకుమట్ల 14.5 మి.మీ, మహదేవపూర్‌లో 9.5 మి. మీ, మల్హర్‌రావులో 3 మి.మీ, పలిమెల 2.5 మి.మీ, భూపాలపల్లి మండలంలో 4.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వారు వివరించారు.

ఏటూరునాగారం : ధాన్యం వద్ద నిలిచిన నీటిని తొలగిస్తున్న మహిళా రైతు

గణపురంలో కురుస్తున్న వర్షం